# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

❖ విద్యార్థుల చిరకాల కోరిక పాఠశాల ఆవరణంలో స్టేజి నిర్మాణం చేసి తీర్చిన సర్పంచ్ సాయి కుమార్ గౌడ్






**దశ రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బోగారం గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ ఆవిష్కరించారు,జెండా ఆవిష్కరణ అనంతరం బోగారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చిరకాల కోరిక అయినా స్టేజీని ప్రారంభించడం జరిగింది, ఈ స్టేజీ నిర్మాణ దాత గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ మాధవి దంపతులు ,విద్యార్థుల కోసం నిర్మించి అందించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు,ఉపసర్పంచ్ బైకాని ఉమా మహేష్ యాదవ్, వార్డు సభ్యులు గోగు ప్రమీల రమేష్ యాదవ్, మేడి అంజనేయులు, నేరటి మానస సురేష్ యాదవ్, కడారి పావని పాపయ్య, వనం అండాలు, యాదగిరి, కనుక మల్లేష్, గోగు సురేష్ యాదవ్, సంఘ బంధం అధ్యక్షురాలు పబ్బు జ్యోతి, గ్రామపంచాయతీ కార్యదర్శి సుధా, పాఠశాల హెడ్మాస్టర్ శ్రీలత, రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ జిల్లా మార్కండేయ, మాజీ ఎంపీటీసీ మేడి రామలింగం, వీవోఏ భోగ సంధ్య, అంగన్వాడీ టీచర్ బత్తుల వసంత, కందగట్ల శ్రీనివాస్, వనం నర్సింహ, కోడి పాండునాథ్, కూనూరు రాజు గౌడ్, గోగు సత్యనారాయణ, తెలుసూరి మల్లేష్ యాదవ్, పబ్బు ధనంజయ గౌడ్, చిర్రగోని నవీన్, మేడి కృష్ణ, మెట్టు శ్రవణ్, కందగట్ల రాహుల్, గుంజే ఆంజనేయులు, కూనూరు మహేష్ గౌడ్, బద్దుల మహేష్, రిటైర్డ్ హెడ్మాస్టర్ ముసుకు వెంకటరెడ్డి, ఏర్పుల కిరణ్, మేడి నరసింహ, ఏర్పుల నవీన్, మేడి శివ, మేడి ముఖేష్, మేడి కృష్ణ, డ్రైవర్ చింతల మల్లేష్, చేపూరి ఆంజనేయులు, చింతల వెంకటేష్, మేడి శంకరయ్య, మేడి సాయిబాబా, చింతల స్వామి ,గ్రామ పెద్దలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇబ్రహీంపట్నంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**దశ, ఇబ్రహీంపట్నం:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి (బంటి) ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, దేశ స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



### సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో...

**దశ, అబ్దుల్లాపూర్ మెట్ :** సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి సందేశాలను అందించారు.




### పెద్ద అంబర్ పేట కార్యాలయంలో...

**దశ,పెద్ద అంబర్ పేట :** 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగోల్‌లోని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం సర్కిల్ 11లో శనివారం ఉదయం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ ఏ. సంపత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు కె. నర్సింహులు, ఎం. మహేందర్, బి. కిరణ్ కుమార్‌తో పాటు అధికారులు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### గడ్డి అన్నారం మార్కెట్ కమిటీలో..

**దశ,అబ్దుల్లాపూర్ మెట్ :** 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



### క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో...

**దశ, అబ్దుల్లాపూర్‌మెట్:** పెద్ద అంబర్‌పేట డివిజన్ పసుమాములలో క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు గూడెపు జగన్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చెవుల హరిశంకర్, జోర్క నరహరి, దర్శనం జంగయ్యతో పాటు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఆగిర్యాల గ్రామంలో సర్పంచ్ ఏ. శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నాచారంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. ముఖ్యఅతిథిగా పోతగాని గోపాల్ గౌడ్



**దశ, ఓయూ:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నాచారం డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బీఎంఎస్ (భారతీయ మజ్దూర్ సంఘ్) ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా డీపీఎస్ బీఎంఎస్ గౌరవ అధ్యక్షుడు, మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు.

కార్యక్రమంలో డీపీఎస్ బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, యాదగిరి, సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు. నాచారం ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐలా చైర్మన్ రామేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా డివిజన్ పరిధిలో నిర్వహించిన పలు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాల్లో పోతగాని గోపాల్ గౌడ్ పాల్గొని దేశభక్తిని చాటారు. కార్యక్రమాల్లో బీజేపీ కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ కర్నాటి యోగేశ్వర్ రెడ్డి, హర్ ఘర్ తిరంగా జిల్లా కోకన్వీనర్ జవాజీ శ్రీధర్ రెడ్డి, డివిజన్ కోకన్వీనర్ గందమల గోపి, మోర నర్సింహారెడ్డి, రాజిరెడ్డి, రమేష్, నవీన్, చింటూ, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల వాణి, కళావతి, దీపికతో పాటు ఆయా కాలనీలకు చెందిన ప్రజలు, స్థానికులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు ఢీకొని చిన్నారి మృతి



**దశ ,రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో రామన్నపేట నాగార్జున ప్రైవేటు పాఠశాల బస్సు స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పిల్లలని తరలించే సందర్భంలో, సుమారుగా ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు, గ్రామానికి చెందిన ఈర్లపల్లి మురళి తన పెద్ద కుమార్తె ఈర్ల పెల్లి శ్రేష్టజ్ఞను స్కూల్ బస్సు ఎక్కించేందుకు తండ్రి తీసుకురాగా అదే సమయంలో తండ్రి వెనకాల 21 నెలల చిన్నారి చిన్న కుమార్తె ఈర్ల పెల్లి అభిజ్ఞతార బస్సు సమీపానికి వచ్చింది, అదే సమయంలో బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా బస్సును ముందుకు నడిపి చిన్నారి అభిజ్ఞతాలను బలిగొన్నాడు బస్సు పాపపైనుండి పోవడంతో తీవ్ర రక్తస్రావము కలిగి అక్కడికక్కడే మృతి చెందింది ఇట్టి విషయంపై మృతి చెందిన చిన్నారి తండ్రి వీర్లపల్లి మురళి ఫిర్యాదు మేరకు రామన్నపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు రామన్నపేట ఎస్సై సతీష్ గౌహతి ఒక ప్రకటనలో తెలిపారు, మృతికి కారణమైనవాహనాన్ని పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉంచడం జరిగింది.

## నల్లగొండలో సీపీఎం నేత ముందస్తు అరెస్ట్

**దశ, నల్గొండ:** నల్లగొండలో సీపీఎం నాయకుడు ఎం.డి. సలీంను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా జరగనున్న డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ఎలాంటి అడ్డంకులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.. సీపీఎం నాయకుడు ఎం.డి. సలీంను పోలీసులు అదుపులోకి తీసుకునే సమయంలో సీపీఎం నాయకులు పోలీసులను అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో పోలీసులు, సీపీఎం నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం నేపథ్యంలో ఎలాంటి నిరసనలు, ఆందోళనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తుగా సీపీఎం నాయకుడిని అదుపులోకి తీసుకున్నారని పార్టీ నాయకులు ఆరోపించారు..

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి సహకరిస్తాం




**దశ, శాలిగౌరారం:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అడ్లూరు గ్రామ సీనియర్ నాయకులు బోడ యాకోబు, బోడ సాల్మన్ అన్నారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 2005-06 పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని మైథిలికి బోడ యాకోబు, సాల్మన్ కుటుంబ సభ్యులు రూ.5 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించేందుకు భవిష్యత్తులోనూ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అడ్లూరు గ్రామ సర్పంచ్ కట్ట లక్ష్మి వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ నాయకులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిబండ పాఠశాలలో స్వాతంత్ర సంబరాలు



**దశ, నకిరేకల్:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ నాయకులు, సమరయోధుల వేషధారణలో చిన్నారులు పాల్గొనడం వారిలో దేశభక్తిని,చారిత్రక స్పృహను పెంపొందిస్తుంది. మహాత్మా గాంధీ, భగత్ సింగ్,సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ, రాణి లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు, సావిత్రి భాయ్, అంబేద్కర్, భరతమాత, వంటి ప్రముఖుల గెటప్‌లతో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నకిరేకల్ మండలం ప్రాథమిక పాఠశాల నెల్లిబండ విద్యార్థుల వేషధారణ ఎంతో ఆకర్షణీయంగా నిలిచింది..

## మల్లూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**దశ, నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలం మల్లూరు గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు.



## బాటసింగారంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


**దశ, అబ్దుల్లాపూర్‌మెట్:** అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

## ఉత్తమ అధికారిగా తుల్జా శ్రీనివాస్ ప్రసాద్‌కు అవార్డు




**దశ, అబ్దుల్లాపూర్‌మెట్:** పంద్రాగస్టు వేడుకల సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధికారిక సంబరాల్లో అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న తుల్జా శ్రీనివాస్ ప్రసాద్‌ను ఉత్తమ అధికారిగా ఎంపిక చేసి అవార్డుతో సత్కరించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. గ్రామపంచాయతీ పరిపాలనలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు. ఉత్తమ అధికారిగా అవార్డు అందుకోవడం పట్ల శ్రీనివాస్ ప్రసాద్‌కు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## సీనియర్ పాత్రికేయులు అకస్మిక మృతి



**దశ రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కేంద్రంలో సీనియర్ పాత్రికేయులు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఇబ్రహీం గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు పలువురు రాజకీయ నాయకులు మీడియా మిత్రులు సంతాపం తెలియజేశారు.




# ఘనంగా జననేత వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు...



- ❖ రక్తదాన శిబిరాలు,రైతు కూలీలకు చీరల పంపిణీ,అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసిన నాయకులు,అభిమానులు..
- ❖ హుజురాబాద్,ఇల్లందకుంట దేవాలయాల్లో ప్రత్యేక పూజలు..
- ❖ నియోజకవర్గం నలుమూలల పుట్టిన రోజు వేడుకలు..

**దశ హుజురాబాద్ (పడాల రమేష్):** హుజురాబాద్ నియోజకవర్గ ఆశాజ్యోతి,ఈ ప్రాంత అభివృద్ధి కొరకు అనునిత్యం శ్రమిస్తున్న ప్రజల లీడర్ వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.పలు చోట్ల జరిగిన జన్మదిన వేడుకల్లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు.హుజురాబాద్ పట్టణంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.



రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ సమయంలో తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకొని,ప్రజా సమస్యల పరిష్కారమే తన కర్తవ్యమని ముందుకు వెళ్తున్నారని నాయకులు అన్నారు. హుజురాబాద్ హనుమాన్ దేవస్థానంలో ఆంజనేయ స్వామి ఆశీర్వాదం తీసుకున్న అనంతరం అక్కడ పలు అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం జమ్మికుంట,ఇల్లందకుంట,కమలాపూర్,హుజురాబాద్ పట్టణాల్లో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు.జమ్మికుంట పట్టణంలో, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాలను సందర్శించారు.

నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 150 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞుడనని,మీ ఆశీర్వాదంతో మరింత ప్రజలకు సేవ చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గడప, గడపకు చేరవేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్మన్ అంజలి, కౌన్సిలర్లు, జమ్మికుంట కౌన్సిలర్లు, హుజురాబాద్, ఇల్లంద కుంట దేవస్థాన చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్, డైరెక్టర్లు, జిల్లా అధికార ప్రతినిధులు, హుజురాబాద్, జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు, వీణవంక, కమలాపూర్,ఇల్లందకుంట మండల అధ్యక్షులు,మహిళ అధ్యక్షురాల్లు,వార్డు అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్, యువజన, ఎన్ఎస్యూఐ, మైనారిటీ, సేవాదళ్, సోషల్ మీడియా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









## తార్నాకలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**దశ, ఓయూ:** తార్నాకలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తెలంగాణ మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలరాజ్, జనరల్ సెక్రటరీ అమీద్‌ఖాన్, స్టేట్ ప్రెసిడెంట్ అంజన్న, హుస్సేన్, బాబు, ఇమ్రాన్, రహీం బాబు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ సభ్యులు భారీ సంఖ్యలో హాజరై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఓయూ టీచింగ్ హాల్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**దశ,ఓయూ:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉస్మానియా యూనివర్సిటీలోని నాన్ టీచింగ్ హాల్ ప్రాంగణంలో ఎన్‌జీఓస్ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదీర్ ఖాన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొలగరం కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఎన్‌జీఓస్ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదీర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, టెక్నికల్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజారావు, ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు పవన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అఫ్సర్‌తో పాటు సుధీర్,నర్సింగరావు,సుధాకర్,జలీల్,రామాంజనేయులు, మహేశ్వర్,మల్లేష్,భాస్కర్,శ్రీనివాస్,వినోద్,చందు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 వేడుకల్లో ఘనంగా పాల్గొన్న రైల్వే ఉద్యోగులు



**దశ, ఓయూ :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆగస్టు 15 వేడుకల్లో రైల్వే ఉద్యోగులు ఘనంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైల్వే చీఫ్ సీఈఓ సందీప్ జైన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం రైల్వే ఉద్యోగులు, అధికారులు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశ సేవలో అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తార్నాక రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**దశ ఓయూ :** భారత స్వాతంత్ర 80వ దినోత్సవం వేడుకలు తార్నాక ఎక్స్ రోడ్ వద్ద ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బండ కార్తీక చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు వేణు యాదవ్, ఉపేందర్, వీరన్న, చరణ్, కిరణ్ గౌడ్, భూపాల్ రెడ్డి, సాయినాథ్, తిరుమలేష్, కృష్ణ, శివారెడ్డి, సాయి తదితరులున్నారు.

## మాణికేశ్వరి నగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**దశ, ఓయూ:** సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని తార్నాక డివిజన్ మాణికేశ్వరి నగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ తార్నాక డివిజన్ అధ్యక్షుడు గండికోట విజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు ఆలకుంట బుచ్చయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో బస్తీ పెద్దలు ఏముల మల్లేష్, కృష్ణరాయులు, ఏ.కృష్ణతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు గిరిబాబు, సహదేవ, ప్రభాకర్, రాజేష్, రాజు, రాజీ, పవన్, యాదగిరి, నితీష్, నరసింహ, లక్ష్మణ్, రాము, రాంచరణ్, గోపి, చెర్రీ, భరత్, కృష్ణ, దేవుడు, ధనుష్, గుణ, గోవింద్, సంజయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





**దశ ఓయూ:** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని తార్నాక డివిజన్ మాణికేశ్వరి నగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడెం సంతోష్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్, గండికోట కుమార్‌తో కలిసి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో వేముల శ్రీనివాస్, లింగయ్య, అలకుంట గణేష్, గండికోట కుమార్, కె. నర్సింహ, జి. వెంకటేష్, వి. రవి, అశోక్, పి. కుమార్, వర్ధరాజ్, ఎ. వెంకటేష్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవాలి

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** బోనాల పండుగను సూర్యాపేట పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధిలు అన్నారు. శనివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలో కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న ఇంటి నుంచి కోట మైసమ్మ అమ్మవారికి సమర్పించే పట్టు వస్త్రాల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 13 సంవత్సరాలుగా వెలుగు వెంకన్న ఇంటి నుంచి అమ్మవారికి పట్టు వస్త్రాలను తీసుకెళ్లి సమర్పించడం సంతోషకరమైన విషయమన్నారు.అనంతరం పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకెళ్లి కోట మైసమ్మ అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇండ్ల వీరయ్య, కమిటీ సభ్యులు ఈర్ల వాసు, ఎలగందుల లక్ష్మీనారాయణ, కోల నిరంజన్, మారిపెద్ది లక్ష్మయ్య, ఇండ్ల శ్రీనివాస్, సారగండ్ల శ్రీను, గండు మిన్నయ్య, అర్చకులు శ్రీనివాస్‌చార్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

❖ ఆరోగ్యం, ఆర్థిక స్వాతంత్ర్యమే ధ్యేయంగా 'రెయిన్‌బో హ్యాపీ లైఫ్' శ్రీకారం



**దశ ఓయూ:** సమాజంలో ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ప్రతి వ్యక్తికి ఆర్థిక స్వాలంబన, సంతోషకరమైన భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా 'రెయిన్‌బో హ్యాపీ లైఫ్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ తన కార్యకలాపాలను వేగవంతం చేసింది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ, ప్రజల మెరుగైన జీవనశైలి కోసం నాణ్యమైన ఆర్గానిక్ మరియు హెల్త్‌ఫోకస్డ్ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువచ్చింది. తార్నాక లోని సంస్థ కార్యాలయంలో శనివారం 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పాషా సమర్థవంతమైన నాయకత్వంలో, కంపెనీ డైరెక్టర్ శ్రీ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సంస్థ ప్రగతి పథంలో పయనిస్తోంది. సభ్యుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంతో పాటు వారికి వ్యాపార అవకాశాలను అందించడంలో నాయకత్వ బృంద సభ్యులు శేషు, కళ్యాణ్, జెసి, సచిన్ కీలక పాత్ర పోషిస్తున్నారు.

**సంస్థ ముఖ్య లక్ష్యాలు**

ప్రతి కుటుంబానికి ఉపయోగపడే అత్యుత్తమ ఆర్గానిక్ మరియు ఆరోగ్య ఉత్పత్తులను అందుబాటులోకి తేవడం. సభ్యులకు నిలకడైన ఆదాయ అవకాశాలను కల్పిస్తూ స్వయం సమృద్ధి దిశగా నడిపించడం. రాబోయే రోజుల్లో సేవలను మరింత విస్తరించి, మరిన్ని నాణ్యమైన ఉత్పత్తులతో ప్రజల వద్దకు వెళ్లడం. "ప్రతి కుటుంబంలో ఆరోగ్యకరమైన జీవితం - ప్రతి వ్యక్తికి ఆర్థిక స్వాతంత్ర్యం - ప్రతి కుటుంబానికి సంతోషకరమైన భవిష్యత్తు" అనే విజన్‌తో ముందుకు సాగుతున్నామని సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. నాణ్యమైన ఉత్పత్తులతో పాటు ఆర్థిక పురోగతికి బాటలు వేస్తున్న రెయిన్‌బో హ్యాపీ లైఫ్ ప్రయత్నాల పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.